ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 10, మే 2024 | 8 పేజీలు

గాలి చంద్రను గెలిపించండి

ఏఐటీయూసీ, సిఐటియు, కార్మిక సంఘాల పిలుపు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సరస్వతి జూనియర్ కళాశాల సమీపంలోని సిపిఐ భవనం నందున కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, సిఐటియుసి జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాలు కార్మిక శక్తులు చేసి కార్మిక అభివృద్ధికి పాలు పడ్డారన్నారు. ఈ తరుణంలో కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అనేక ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుకరం కావడం చాలా బాధాకర విషయం అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినా దంతో ఆనాడు విశాఖ ఉక్కు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు నేటి పాల కుల నిర్లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రభుత్వ కార్మిక చట్టాలు నీరుగారి పోతున్నాయన్నారు. 44 పరిశ్రమలు ఆనాడు కార్మికులు ఏర్పాటు చేస్తే వాట ని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ కరం చేస్తూ కార్మికులను నిరు ద్యోగులుగా ఈ ప్రభుత్వాలు చోద్యం చూస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కార్మికునికైనా న్యాయం జరిగిందా అని అం టూ కార్మిక సంఘాల ప్రశ్నిస్తున్నాయి భావన కార్మిక ఆశా కార్యకర్తలు విద్యు త్ ఉద్యోగ అనేక కార్మికులకు ఎలాంటి ప్రభుత్వ సహకారాలు అందించలేద న్నారు. కడప జిల్లాలో నూతన పరిశ్రమలు నిర్మించకపోవడంతో నిరుద్యోగ సమస్య ఉందన్నారు నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యావేత్తగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్రను కమలాపురం ఎమ్మెల్యే గా గెలిపించుకోవడం ఎంతో అవసరం అన్నారు.

13న జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 85% పోలింగ్ సాధించడమే లక్ష్యం
- అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలింగ్ నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని 85% పైగా పోలింగ్ నిర్వహించేందుకు ఓటర్లు ముందుకు రావాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణ విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 72 హవర్స్ ప్రోటోకాల్ స్టార్ట్ ఔతుందని అన్ని చెక్ పోస్టు లు విసిట్ చేసి డబ్బు, మద్యం అక్రమ రవాణా పై ముక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి పక్కగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కౌంటింగ్ సరళి సీసీ టీవీ కెమెరా పర్య వేక్షణలో సాగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రచార కార్యక్రమాలు పూర్తిగా ఆపివేయడం జరుగుతుందని సాయంత్రం 6 తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదన్నారు. మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆరు గంటల వరకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీల ఏజెంట్లు ఉదయం 5:30కే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో 80% పైగా పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని ఓటర్లు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకుని ఎటువంటి గొడవలకు తావు లేకుండా ఓటు వేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కావాలా.. నేరం కావాలా..?

- నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇదే- - ప్రజా తీర్పు కోసమే నా పోరాటం
- అందుకే కడప లోక్‌సభ నుంచి పోటీ: పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పునరుద్ఘాటన

విశాలాంధ్ర-పులివెందుల / లింగాల: చిన్నాన్న వివేకా హత్య కేసులో న్యాయం కావాలా...లేక నేరం కావాలా.. జిల్లా ప్రజలు నిర్ణయం తీసుకోవా ల్సిన సమయం కూడా ఇదే.. ప్రజా తీర్పు కోసమే నా ఈ పోరాటం.. అందుకు కడప లోక్‌సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానంటూ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పునరుద్ఘాటించారు. ఎన్నికల నేపథ్యంలో గురువారం ఆమె పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పాములూరు, అలవలపాడు, సింహాద్రిపురం, పార్నపల్లె, కోమన్నూతల, మురారిచింతల, నల్లపురెడ్డిపల్లి గ్రామాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలల్లో ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్యకు గురై ఐదేళ్లు పూర్తయిందన్నారు. ఇంత వరకు న్యాయం జరుగలేదని తెలిపారు. నేడు వివేకా కుమార్తె సోదరి సునీతారెడ్డి తాను ఇరువురం కలిసి న్యాయం కోసం కొంగుచాచి అడుగుతూ ప్రజా కోర్టులోకి వచ్చామన్నారు. సీబీఐ చార్జిషీటులో స్పష్టంగా అవినాష్‌రెడ్డి పేరు పేర్కొన్నా జగన్ గుడ్డిగా నమ్ముతున్నారని వివరించారు. కడప ప్రజలు ఏ తీర్పు ఇస్తారో అని ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకం ఎదురుచూస్తోందన్నారు. ప్రజలు న్యాయం పక్షాన నిలిచి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. అవినాష్‌రెడ్డి గెలిస్తే నేరం గెలిచినట్లు తుందన్నారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు గడచినా కూడా అభివృద్ధి ఏ మాత్రంలేదన్నారు. చంద్రబాబు,

-6లో

సిద్ధం సభకు తరలరండి

కడప అసెంబ్లీ అభ్యర్థి అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిద్ధం బహిరంగ సభ వైసిపి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కడప అసెంబ్లీ అభ్యర్థి ఎస్ బి అంజద్ భాష ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేడు శు క్రవారం వైయస్సార్ కడప జిల్లా ముద్దుబిడ్డ, జన హృద యనేత, ప్రియతమ నాయకులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి చే, కడప నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు మేమంతా సిద్ధం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కావున, వై. ఎస్.ఆర్.సి.పి కుటుంబ సభ్యులైన నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేకించి, దశాబ్ద కాలానికి పైగా జగనన్న వెన్నంటే ఉంటున్న మన కడప నగర ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ భారీ బహిరంగ సభలో పాల్గొని మీ యొక్క నైతిక మద్దతును ప్రకటించాలని, సభను విజయవంతం చేయాలని రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం: ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : మే 13న ఆంధ్ర ప్రదేశ్‌లో జరగబోయే సాధారణ ఎన్నిక లలో ఇండియా కూటమి బలపరుస్తున్న కడప పార్లమెంట్ కు షర్మిలారెడ్డి, కమలాపురం శాసనసభకు గాలి చంద్ర, కడప శాసనసభకు అఫ్జల్‌ఖాన్ అభ్యర్థుల గెలుపు కోసం ముస్లిం మైనార్టీలు అండగా నిలబడి మద్దతు ఇవ్వాలని ఇన్సాఫ్ అధ్యక్షులు కేసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక హెూచీమిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడు తూ భారత రాజ్యాంగ వ్యవస్థకు, సెక్యులర్ వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా మాట్లాడడమే కాకుండా ముస్లిం రిజర్వేషన్ల పైన విషం కక్కుతున్న బిజెపి విధానాల ప్రత్యక్షంగా పరోక్షంగా వంతపాడుతున్న వైయస్సార్, తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థులను ఓడించా లన్నారు. సిఏఏ,ఎన్ఆర్సి, యుసిసిలను అమలు చేస్తామన్న మోడీ, అమిత్ షాలను నిలువరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలోని హామీలు అమలు చేయకపోగా పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు వైసిపి, టిడిపి పార్టీలు పోటీపడి అవసరం లేకపోయినా మద్దతు ఇచ్చిన సంఘటనలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గౌస్, నాయకులు ఎస్.దస్తగిరిలు పాల్గొన్నారు.

హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించండి

- మాతృ మరణాలు శిశు మరణాలను అరికట్టండి

-జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : ఖాజీపేట మండలము ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య లో జరుగు ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత ప్రోగ్రాం ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ మండలంలోని గర్భిణీ స్త్రీలు అందరికీ సరైన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందించి, మరియు ముఖ్యంగా కష్టతరమైనటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి 102, 108 వాహనము ఉపయోగించుకొని,బర్త్ ప్లానింగ్ సరైన సమయంలో సరైన చికిత్సను అందించవ లసినదిగా మెడికల్ ఆఫీసర్స్ కు ఆదేశించడమైనది, అదేవిధంగా వేసవిలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందు వలన వడదెబ్బ పైన ప్రజలకు అవ గాహన కల్పించి, ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ యొక్క ప్రాముఖ్యతను తెలి యజేసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు విలేజి హెల్త్ క్లినిక్ నందును, మరియు ఆరోగ్య కార్యకర్తలు దగ్గర , అందుబాటులో ఉంచవల సినదిగా వైద్యాధి కారులకు మరియు ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచ నలు ఇవ్వడం అయినది, జరుగు రక్తహీనత గురించి ల్యాబ్ టెక్నీషియన్‌నికి చేసి సిబ్బందికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడ మైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబీన్, జిల్లా ఎపిడిమాలజిస్ట్ ఖజా వుద్దీన్, ఎంపీహెచ్వో కె. వి.ఎస్ ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం ఆశ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి యుబిపి. నోడల్ ఆఫీసర్. బి. కృష్ణ ప్రియా మరియు మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

6వ రోజుకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం గొందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవారి ఆలయంలో చేపట్టిన భాగవత పఠనం గురువారానికి 6వ రోజు చేరింది. లోక కల్యాణం కోసం పులివెందుల భాగవత సమాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని మీడియా ప్రతినిధి యాగంటి బాలకృష్ణారెడ్డి తెలిపారు.

ఓటర్ల స్లిప్పులను ఓటర్లకు చేర్చాలి

విశాలాంధ్ర-రామాపురం : ఎన్నికల అధికారులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఆయా ఓటర్లకు వెంటనే చేర్చాలని రామాపురం ఎన్నికల అధికారి రాజశేఖర్ చెప్పారు. గురువారం మండల కేంద్రమైన రామాపురంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎల్ వో ల పరిధిలో ఉన్న ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఇదివరకే చేరాయని వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసి వారి దగ్గర సంతకాలు చేయించుకోవాలని సూచించారు.

మాధవరంపోడు దళితవాడలో ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వైట్ కలర్ ఇవిఎం పై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ 3 పైన, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పింక్ కలర్ ఇవిఎం పై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ 1 పై ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని మాధవరం పోడు ఎంపిటిసి ఎదుక మహేష్, సీనియర్ కార్యకర్త ఏదుక శ్రీరాములు, గ్రామస్తులు తదితరులు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు.

11న కడపలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మాజీ ఏ.ఐ.సి.సి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఈ నెల 11న కడప నగరా నికి ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షులు విష్ణుప్రీతమ్ రెడ్డి తెలిపారు. డి.సి.సి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ. కడప ఎం.పి స్థానానికి ఏ.పి.సి.సి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలారెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్‌తో పాటు జిల్లాలో వివిధ అసెంబ్లీ స్థానాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు. రాహుల్ గాంధీ ఈనెల 11వ తేదీన కడపకు వస్తున్నారు. ఉదయం 10 గంటలకు కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారన్నారు. కడప ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఇడుపు లపాయలోని రాజశేఖర్‌రెడ్డి ఘాట్‌కు చేరుకుంటారు. అక్కడ రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించి అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బిల్టప్ సమీపంలోని పుత్తా ఎస్టేట్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారని వెల్లడించారు. ఎన్.డి.ఏ కూటమి ప్రజలకు నమ్మకం ద్రోహం చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అ న్యాయం చేసిందన్నారు. ఎన్.డి. ఏ కూటమిని దేశం నుండి పారద్రోలాలన్నారు. ఇండియాకూటమి గెలుపొందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవాలని వారుపిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమ కు ప్యాకేజీ, కడప స్టీల్ ఫ్యాక్టరీతో పాటు పలు పరిశ్రమలు వస్తాయన్నారు. రాహుల్ గాంధీ బహిరంగసభలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటున్నారన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కడప నగర ఉపాధ్యక్షులుగా షేక్ ఇస్మాయిల్‌ను నియమిస్తూ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణుప్రీతమ్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్, మామిళ్లబాబు, పాల్గొన్నారు.

పాలిసెట్‌లో నేత్రారెడ్డి ప్రతిభ

విశాలాంధ్ర-పులివెందుల: పాలిసెట్ ప్రవేశ పరీక్షల్లో పులివెందులకు చెందిన అన్నా రెడ్డినేత్రారెడ్డి 108 మార్కు లతో 528వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. గత నెల 27వ తేదీన పులివెందుల పట్టణ పరిధిలో స్నేహిత అమృత సేవ హస్తం, ఉచిత ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సుమారు 200 మంది విద్యార్థులు శిక్షణ పొందారు వీరిలో 190 మంది విద్యార్థులు పాలిసెట్ కు సాధించారు. ఈ క్రమంలో గురువారం పాలిసెట్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సేవా సమితి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 10 వేల లోపు ర్యాంకులు సాధించిన మన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. అన్నారెడ్డి. నేత్ర రెడ్డి 108 మార్కులు - 528 ర్యాంకు, అలాగే కొమ్మా. ఉత్రేక్ష - 95 మార్కులు - 1844, షేక్ అబ్దుల్ హమీద్ - 89 మార్కులు - 3008 ర్యాంకు, గణేష్ కుమార్ రెడ్డి - 88 మార్కులు - 3157 ర్యాంకు, జి. శ్రీ వర్షిత - 83 మార్కులు - 4185 ర్యాంకు,బి. శివ నిఖిల్ - 81 మార్కులు - 4671 ర్యాంకు, సి సాయి చరణ్ రెడ్డి 80 మార్కులు - 5074 ర్యాంకు మేఘన - 78 మార్కులు / 5674 ర్యాంకు, పి రాఘవి - 78 మార్కులు - 5715 ర్యాంకు, సాయి గణేష్ - 76 మార్కులు - 6169 ర్యాంకు, సి భవాని - 74 మార్కులు - 7112 ర్యాంకు, షేక్. అక్షయ ఫిర్దోష్ - 74 మార్కులు -7181 ర్యాంకు, ఆర్. పల్లవి - 72 మార్కులు - 7828 ర్యాంకు, జి. విష్ణు వర్ధన్ రెడ్డి - 72 మార్కులు - 7993 ర్యాంకు, వి మోహిత్ రెడ్డి - 71 మార్కులు - 8521 ర్యాంకు, జి. ద్రోణిక - 69 మార్కులు - 9393 ర్యాంకు, ఎస్ పురుషోత్తం రెడ్డి - 68 మార్కులు - 9550 ర్యాంకు, అమీర్ బాషా - 68/10027 ర్యాంకులు సాధించినట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు వెల్లడించారు. కార్యక్రమంలో ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ సుధాకర్‌రెడ్డి, ఉచిత ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, నరేంద్రగుప్తా, శ్రీదేవి, శ్యామ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రామాంజనేయులు, శివగంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMATE C-1

(for the Candidate to publish in Newspapers, TV)

(As per the judgment dated 25thSeptember, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **ARAVA SREEDHAR S/o ARAVA VENKATAIAH,4-106,AMRUTHAVARIPALLI, MUKKAVARIPALLI(MANDAL), ANNAMAYYA DISTRICT-516108**

Name of Political Party : **JANASENA PARTY**

: **ANDHRA PRADESH ASSEMBLY ELECTIONS-2024**

Name of Constituency : **127-KODURU (SC) ASSEMBLY CONSTITUENCY**

I,**ARAVA SREEDHAR S/o ARAVA VENKATAIAH** (name of candidate),a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

S.No.	Name of Court	Case No. dated	Status of Cases(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
01.	JFCM Railway Koduru	CCNo. 303 of 2021	Trail Stage	U/s 323, R/w 34 I.P.C Arava Sreedhar (A2) along with others during the previous sarpanch election canvassed visiting the defacto complainant house abused him in vile language on Dt: 10-09 2021 at 8:30P.M.

(B)Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Name of the constituency	Name of the candidate	Pending Criminal cases		Details about cases of Conviction for CriminalOffence		
		Name of Court case No &Status of the case(s)	Section of the Act Concerned & Brief description of offence (s)	Name of the court and date of order	Description Offence (s) punishment imposed	Maximum Punishment imposed
Koduru Assem BLY Constituency	ARAVA SREE DHAR	J.F.C.M Railway Koduru	U/s 323,R/W 34,I.P.C Arava Sreedhar (A2) along with others during the previous sarpanch election canvassed visiting the defacto complainant house abused him in vile language on Dt: 10-09-2021 at 8:30P.M	Not applicable	Not applicable	NOt applicable

తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆదరించండి

వైకాపాకు ఓటు వేస్తే మీ భూమి మీది కాదు

విశాలాంధ్ర–రామసముద్రం: ఈ ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేస్తే మీ భూమి మీకు లేనట్లేనని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ మదనపల్లె టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ఓటర్లకు తెలిపారు. వైకాపా ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం తీసుకొచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రామసముద్రం మండలంలోని రామసముద్రం ఎలవ నెల్లూరు పెద్దకురపల్లె పంచాయతీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై షాజహాన్ భాషకు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ వైకాపా అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. మాలేనత్తం పంచాయతీలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువ నాయకుడు రూపేష్ రెడ్డి సుధాకర్ రెడ్డి, బల్లవారిపల్లె మహేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి ,రెడ్డప్ప రెడ్డి పెద్ద ఎత్తున పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేగా షాజహాన్ భాష ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొమ్మనచెరువు శ్రీరాములు కృష్ణంరాజు యాదవ్, చిన్ను స్వామి, శివశంకర్, రాజేష్, బీసీ సెల్ వెంకటరమణ, బందిలి శివ నాగరాజా, బాలాజీ, ఎంఆర్పిఎస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష

విశాలాంధ్ర–మదనపల్లి: అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆదరించి...అరాచకం చేసే వైఎస్ఆర్పి పార్టీని ఇంటికి పంపాలని మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష అన్నారు. గురువారం అగ్రహారం పంచాయతీలోని అగ్రహారం, చెరువుముందర పల్లె, చింతపర్తివారి పల్లె, పూలవాండ్లపల్లి, ఆర్సిరెడ్డిగారి పల్లె, రెడ్డివారిపల్లె, బండమీద పల్లెలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అభివృద్ధికి చిహ్నమైన తెలుగుదేశం పార్టీ, చంద్రన్న ప్రభుత్వం కావాలో, అరాచకంతో తాండవమాడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రాజకీయ అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో ప్రపంచ దేశాలకు నేడు తలమానికంగా నిలుస్తున్న హైటెక్ సిటీని సృష్టించిన సృష్టికర్త అన్నారు. రాష్ట్రం విడిపోయి అప్పులతో రోడ్డున పడ్డ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కృషి చేశారని గుర్తు చేశారు. అటువంటి మహనీయుడని సీఎం చేసుకోవడానికి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, గెలిపించాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి రాజధాని కానీ, రాష్ట్ర అభివృద్ధి కానీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కానీ, రైతులకు గిట్టుబాటు ధరలు కానీ, మహిళలకు ఆర్థిక అభివృద్ధి కానీ, ఉద్యోగులకు సకాలంలో జీతభత్యాలు కానీ అందించడానికి సాధ్యమవుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని, మదనపల్లి– నిమ్మనపల్లి డబుల్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైసీపీ పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు మరోసారి నమ్మకండని అన్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ ముందు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో తేలిపోయిందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి మదనపల్లి ఎమ్మెల్యే గా షాజహాన్ భాషను, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు ఎక్కడా కూడా అలసత్వం ప్రదర్శించకుండా కలిసికట్టుగా ఉంటూ తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ ఎంపీపీ పారిజాత మల్లికార్జున, మాజీ సర్పంచ్ రమణ, నరేంద్ర, దేవేంద్ర రెడ్డి, మల్లప్ప, ఓబుల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, శ్రీపతి, జయన్న, విజయ్, మురళీమోహన్, సుధాకర, ఖాసిం ఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా అభ్యర్థికి మద్దతు తెలిపిన లారీ ఓనర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు అభ్యర్థి నిసార్ అహ్మద్ సమక్షంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికలలో వైయస్ఆర్సీపీ గెలుపు కోసం తమ వంతు మద్దతు ప్రకటిస్తూ నిసార్ అహ్మద్ గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అభ్యర్థి నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై తనపై నమ్మకంతో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మదనపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వెలుగు ఓల్డ్ ఏజ్ హోమ్‌కు మిట్స్ విద్యార్థులచే ఫ్యాన్ వితరణ

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ వారు మదనపల్లెలోని వెలుగు స్కూల్ మరియు వెలుగు ఓల్డ్ ఏజ్ హోమ్‌కు ఐదు ఫ్యాన్‌లు అందజేసినట్లు క్లబ్‌కో ఆర్డినేటర్ షాహీద్ అహమ్మద్ తెలిపారు. అక్కడ ఉన్న అనాథ పిల్లలకు భోజనం ను కూడా ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిట్స్ కళాశాల లోని విద్యార్థులు మరియు అధ్యాపకులు గ్రూప్‌గా ఏర్పడి 25000 రూపాయలు సేకరించి ఈ ఆశ్రమానికి ఐదు ఫ్యాన్‌లను అందజేశారు. తమ వంతు సహాయంగా కళాశాల ఏఎస్ఆర్ క్లబ్ వారు డబ్బును సేకరించి ఈ సహాయాన్ని అందజేశామని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఇంగ్లీష్ విభాగాధిపతి సమీనా పాల్గొన్నారు

ఇసుక రవాణా అడ్డుకట్ట ఎన్డీఏ ప్రభుత్వానికే సాధ్యం

వెలుగుపల్లిలో డమ్మీ ఓటింగ్‌పై ఓటర్లకు అవగాహన

విశాలాంధ్ర– సిద్ధవటం: ఇసుక రవాణా అరికట్టాలంటే ఎన్డీఏ ప్రభుత్వానికే సాధ్యమని గురువారం సిద్ధవటం మండలం వెలుగు పల్లి గ్రామంలో డమ్మీ ఈవీఎం ఓటింగ్ పై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ యువనాయకులు రాజనాయుడు మాట్లాడుతూ రాజంపేట అసెంబ్లీ ఎన్డీఏ,కూటమి అభ్యర్థి, సుగవాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థుల గెలుపు కోసం డమ్మీ ఓటింగ్ పై నమూనా బ్యాలెట్,2 ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఓటర్లు స్వచ్ఛందంగా ఎన్డీఏ కూటమికి బ్రహ్మరథం పడుతున్నారని వెలుగుపల్లి జంగాలపల్లి ప్రాంతాలలో ఇసుక రవాణా వల్ల వైసిపి ప్రభుత్వం పుణ్యమా రైతు పొలాలు భూగర్భ జలాలు అట్టడికి పోయి రైతు పంట పొలాల దెబ్బతిన్నాయని ఈ ప్రాంతంలో ఎంతోమందికి ఇసుక వాహనాలు తగిలి వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ ప్రభుత్వానికి బై బై అంటున్నారని ఆయన అన్నారు. గ్రామ మహిళా సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు చెందిన వారు మా ప్రాంతంలో ఇసుక రవాణా చేయడం వల్ల యాక్సిడెంట్లు ఎక్కువ అయిపోయాయని ఇసుక అడ్డుకట్ట ఎన్డీఏ ప్రభుత్వానికి సాధ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీనాథ్ రెడ్డి, అయ్యప్ప నాయుడు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మదనపల్లి జిల్లా కాకుండా

వెన్నుపోటు పొడిచిన పార్టీలను ఓడించండి

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి మాది నిభాస్కర్

విశాలాంధ్ర–మదనపల్లి : మదనపల్లి జిల్లా కాకుండా వెన్నుపోటు పొడిచిన వైఎస్ఆర్సిపి టిడిపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గురు వారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బస్సునికొండ చంద్ర కాలనీ కురవంక నీరు గట్టు వారి తట్టివారిపల్లి లలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి గొప్ప చరిత్ర కలిగిన ప్రదేశం అన్నారు. ప్రపంచ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి జన్మనిచ్చిన నేలని అన్నారు. స్వతంత్ర పోరాట యోధులను అనిబిసెంట్ నడియాడిన నేల అన్నారు. భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప చారిత్రక ప్రదేశం అన్నారు. భారతదేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్ మదనపల్లి అన్నారు. 31 మండలాలు కలిగిన రెవిన్యూ డివిజన్ కు తెలుగుదేశం వైఎస్ఆర్ పార్టీలు సరైన గుర్తింపు ఇవ్వడంలో వైఫల్యం చెందాయి అన్నారు. ఆరోగ్యం ప్రభుత్వ వైద్యశాల రిషివేలీ హార్సిలీ హిల్స్ ఎంఎల్ఏ హాస్పిటల్ తో పాటు పేదవాని ఊటీగా చరిత్ర ఇవన్నీ కూడా చరిత్రలో ఘన కీర్తి పొందాయి అన్నారు. బ్రిటీష్ కాలంలోనే మదనపల్లి జిల్లాగా ప్రతిపాదన ఉండేదని గుర్తు చేశారు. ఇలాంటి ప్రాంతాన్ని జిల్లా చేయకుండా రాజకీయ పార్టీల తమ స్వార్థ ప్రయోజన కోసం నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. మదనపల్లి తాగునీటి కోసం గతంలో 18 00 అడుగులు వేశారని గుర్తు చేశారు. అలాంటి మదనపల్లికి జై భారత్ పార్టీ గెలిస్తే తాగునీటి కోసం. సమ్మర్ స్టోరీ అయిన పూర్తి చేసి నీటి కుళాయిలు ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందిస్తామన్నారు. దేశంలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ను రైతులు టమోటా నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. వాసికెక్కిన మదనపల్లి పట్టుచీరలను ప్రత్యేక గుర్తింపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలతో సురక్షిత మాతృత్వం సాధ్యం

:డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర– పీలేరు : గర్భిణిల మెరుగైన ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదలకు ఆరోగ్య పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయని తలుపుల పిహెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి బుధవారం గూడరేవు పల్లిలో గర్భిణిలకు సూచించారు. మెరుగైన ఆరోగ్య సేవలు అందిపుచ్చుకుని ప్రతి గర్భిణి సురక్షిత మాతృత్వం అలవర్చుకోవాలి అందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం, మీ ఊర్లో చక్కటి అవకాశమని, బరువు, ఎత్తు, అధిక రక్తపోటు, మూత్ర, రక్త, మొదలగు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు తమ ఆరోగ్య బృందంతో నిర్వహించి,అవసరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ ,కాల్షియమ్,మరియు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ఆసుపత్రిలో కాన్పు ఆవశ్యకతను గూర్చి సూచన లు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండయ్య హెచ్.ఇ, శ్రీనివాసులు పర్యవేక్షకులు కృష్ణయ్య,ఏ యన్ యం ఫేమున్నిసా,లావణ్య వెంకటరత్నం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 22nd April, 2024 of Hon'ble Supreme Court in WP(Civil)No.536of2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **RAVINDRANATH REDDY MAREDDY,**son of KRISHNA REDDY MAREDDY, D.No.4/34, Kasanooru Village, Simhadripuram Mandal, YSR Kadapa - 516454, ANDHRA PRADESH

Name of political party :**TELUGU DESAM PARTY**

Independent candidates should write "Independent" here)

Name of Election : **ASSEMBLY ELECTIONS 2024**

Name of Constituency : **129 - PULIVENDULA**

I, Ravindranath Reddy Mareddy(name of candidate), a candidate for the above mentioned election, declare for publication formation the following details about my criminal antecedents:

(A)	**Pending criminal cases**			
S.No.	Name of Court	Case No. dated	Status of Cases(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
01.	1st Addl.J.F.C.M. Kadapa	Cr.No.21/ 2023 of Valluru P.S	CRIME STAGE	U/S 341,352,353,506 r/w 34 I.P.C and altered Sec.333 I.P.C Mareddy Ravindranath Reddy (A1) along with other followers obstructed the officers on duty at Airport Kadapa main gate at Kadapa on 25-01-2023 at 04:30P.M and raised cries and threatened them with dire consequences
02	Judicial Second Class Magistrate Pulivendula.	Cr.No.23/ 2023 of Lingala P.S., Dt: 13-03-2023	CRIME STAGE	U/S 160 I.P.C B.tech Ravi (A1) along with other accused in A group and Other accused in B group raised cries and abused them and hurled stones against them at Z.P. High School Lingala on 13-03-2023 at 03:00 P.M
03.	J.F.C.M Lakkireddypalli	C.C.No.320/ 2023	For appearance	U/S 143,447,427,434, 386, 506,r/w149 I.P.C, 120B and 109 I.P.C. M.Ravindranath Reddy (A2) along with other accused entered into the land of the defacto complainant armed with iron rods and threatened him with dire consequences stating that if he will not handover the land to one Maheswar Reddy they will kill him with dozer and abused him in a filthy language and damaged the number stones in the plots on 30-04-2023 at 03:15 P.M
04.	Judicial Second Class Magistrate Badvel.	Cr.No.307/ 2023,Dt: 05-11-2023 Porumamilla PS.	CRIME STAGE	U/S 9(1) A.PGaming (Cricket Betting) Act. Mareddy Ravindhranath Reddy was served 41-A notice by the S.I of Police Porumamilla stating that he was involved in a cricket betting at opposite to OLF School compound Porumamilla on 05-11-2023 at 8:20 P.M.

తరువాయి 5వ పేజీలో

తలుపుల సరోజమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని సిండికేట్ బ్యాంకు ఎదురుగ ఉన్న తలుపుల సరోజమ్మ (85 సంవత్సరాలు) గురువా రం మరణించడంతో ఆమె కుమారుడు రవిచంద్ర బాబు, కుమార్తె లు రమాదేవి, ప్రభావతి, కోడళ్లు ఉమా జ్యోతి, వాసవి, అల్లుళ్ళు ప్రకాష్ లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి ఇంటికి వెల్లి పార్దివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు మళ్ళీ ఈ లోకాన్ని చూడాలి, అంధుల కు చూపు ఇచ్చి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూడాలని తలిస్తే కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన అనంతరం 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే ఒక వ్యక్తి నుండి సేకరించే నేత్రాలు చూపు కోల్పోయి అంధత్వం తో బాధపడు తున్న ఇద్దరు అంధులకు దానం చేయడం తద్వారా ఆ ఇద్దరు అంధుల కు చూపు ఇవ్వడం తో పాటు మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే మహా పుణ్యకార్యం ఈ నేత్రదానం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున నేత్రదానం పై ప్రతి కుటుంబం అవగాహనా కలిగి నేత్రదాన కార్యక్రమాన్ని కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్బంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యుల కు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాంత్ రెడ్డి గెలుపునకు తండ్రి ప్రచారం

విశాలాంధ్ర-రామాపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం తన తండ్రి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డిలు గురువారం రామాపురం మండలంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని గువ్వల చెరువు, కల్పనాయిని చెరువు, కసిరెడ్డిగారి పల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలువచ్చాయని ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి గెలుపొందితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. రాయచోటి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందిందని జిల్లా కేంద్రంగా ఏర్పడడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభ పరిణామం అని మోహన్ రెడ్డి అన్నారు. గతంలో రాయచోటి ప్రాంతం కనీసం నీళ్లు కూడా దొరకని పరిస్థితి ఉండేదని జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో శ్రీకాంత్ రెడ్డి ఎంపీ మిథన్ రెడ్డిలు విశేష కృషి చేశారని మోహన్ రెడ్డి అన్నారు. రాయచోటి విద్యా హబ్ తీర్చిదిద్దరంలో ఎమ్మెల్యే, ఎంపీలు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. త్రాగునీరు సాగునీరు తెప్పించడానికి అహర్నిశలు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యాస్ సుబ్బారెడ్డి, ఇంతియాజ్ భాష, మహబూబ్ బాషా, వెంకటసుబ్బారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని తిమ్మాయి గారిపల్లి, గుడ్లవా రిపల్లి, వెంకట రాచపల్లి నుండి, పెనగలూరు మండలంలోని ముద్రపల్లి,కట్టావారిపల్లి తదితర ప్రాంతాల నుండి రైల్వేకోడూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి 200 టిడిపి కుటుంబాల వారు వచ్చి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో వైసిపి లో చేరారు.తెలుగుదేశం పార్టీకి, జనసేనపార్టీ కి ఊహించని ఏదురు దెబ్బ తగిలింది, టిడిపి నుండి వైసిపి లో చేరిన వారికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఎంపి అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వైట్ కలర్ ఇవిఎం పై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ (3) పైన, ఎమ్మెల్యే పింక్ కలర్ ఇవిఎం పై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ (1) పై ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ సహదేవరెడ్డి,కనుపర్తి ఈశ్వరయ్య, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

4వ పేజీ తరువాయి

05.	Second Class Magistrate Pulivendula.	Cr.No.271/ 2021,Dt: 28-06-2021 Pulivendula U/G PS	CRIME STAGE	U/S 188, 269 I.P.C and Sec.51(b) of DM Act B.Tech Ravi along with other accused violated Covid -19 norms on 28.08.2021 at 10:30A.M at RTC Bus Stand circle Pulivendula
06.	Spl. Judicial Magistrate of Second Class Kadapa	S.T.C.No. 188/2022	FOR Appearance	U/S 341,290,188 r/w34 I.P.C Ravindranath Reddy Mareddy (A1) alleged to alleged to have entered the Collector Office raising slogans against the Chief Minister on 27.12.2021 for the cause of One Time Settlements.
07.	J.F.C.M. Jammalamadugu	C.C.No.371/ 2022	FOR Appearance	U/S 188,341,r/w 34 I.P.C B.Tec.Ravi (A1) along with others organized candile show at old bus stand Jammalamadugu and obstructed the traffic in violation of MCC Election Code
08.	SC ST cum IV ADJ Kadapa	Spl.S.C.No. 26/2022	FOR ACCUSED EXAMINA-TION	U/S 3(1),(r) SC.ST (POA) Act 1989 Ravindranath Reddy (A4) along with other accused conducted dharna in front of Pulivendula Dy.S.P Office and arranged press meet at R&B guest house without prior permission about the death of Nagamma who is SC candidate on 19-12-2020
09.	J.F.C.M Pulivendula	C.C.No.271 /2019	FOR Appearance	U/S 448,323,506,r/w 34 I.P.C Mareddy Ravindranath Reddy (A1) M. Ravindranath Reddy along with other accused trespassed into the house of the defacto compla-inant and beat him with hands and threatened him with dire consequences on 10-04-2019 At 8:08.20 P.M
10.	Executive Magistrate (MRO) Simhadripuram	M.C.No.92/ 2019, Dt: 03-05-2019		U/S 107 Cr.Pc M.Ravindranath Reddy (A) was bind over U/S 107 Cr.P.C. in M.C.No.92 of 2019 on 03.05.2019
11.	XII ACMM, Hyderabad	CC No. 57/ 2018 of CCS Hyderabad	For Enquiry	U/s 120 (b), 467, 420, 468, 471 IPC Mareddy Ravindranath Redy @ B.Tech Ravi Allegations of conspiracy and creation of documents etc.,
12.	VI Addl. Metropolitan magistrate court Vijayawada	C.C.No.448 /2019	For Enquiry	U/S 466,467,468,420,120B I.P.C 477 A., Sec. 65 and 66 of IT Act 2000 Mareddy Ravindranath Reddy @ B.Tech Ravi (A4) Allegations of conspiracy and creation of documents etc.,

తరువాయి 6వ పేజీలో

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-సిద్దవటం : ప్రజలు, రాజకీయ నాయకులు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన రహ దారి గుండా ఎగువపేట, దిగువపేట వరకు పోలీస్ మార్చ్ ఫాస్ట్ నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు మధ్యం, డబ్బులు పంపిణీ చేసి ప్రలోభాలకు పాల్పడితే ఆయా పార్టీ నాయకులపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి కుటుంబసభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణ, నంద్యాల మీనా, కోమల్ శిల్ప రమణి, ఛమేలి, వసంత, గురులక్ష్మి, చీమల జ్యోతిలు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరు మండలంలోని గోపవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకు రూ.1500, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని వివరించారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మన్, బాలు, నరసింహులు, సుబ్బా, సురేష్, బాబు, భాస్కర్, శ్రీను, శ్రీనివాసుల రెడ్డి, మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మినారాయణమ్మ, బీజేపి భోగా శివకళ్యాణి, లక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

32వ వార్డులో చల్లా రాజగోపాల్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 32వ వార్డులో గురువారం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేగా వరద రాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా మహేష్ యాదవ్, చల్లా రవిశం కర్ యాదవ్, భంగి శివప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, బద్వేలు జయరామిరెడ్డి, బద్వేలు చంద్రశేఖర్ రెడ్డి, టైలర్ ప్రసాద్, యేసునాధరెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, ఎస్సార్ చిన్న, నరేంద్ర, మహబుబ్, ఖాదర్ బాషా, రాఘవరెడ్డి, అఖిల్‌నందన్, చలపతి, రమణయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నందమూరి అభిమానికి సైకిల్ గుర్తు బహుకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ విజయం కోసం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశలో తనవంతు కృషి చేసిన ప్రొద్దుటూరు నందమూరి వీరాభిమాని, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మినరసింహకు టీడీపీ కేంద్ర కార్యాలయం నుండి పంపిన సైకిల్ గుర్తు టేబుల్ టాప్ స్టాండ్‌ను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అందజేసి అభినందించారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ విజయం కోసం పనిచేస్తున్న ఒక్కరికి పార్టీ, తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేనసమితి అధ్యక్షుడు గోమేధికమమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సీజె వెంకటసుబ్బయ్య, కడప పార్లమెం టరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసుల రెడ్డి, అమడాల ఓబుల్‌రెడ్డి, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కరీంబాషా

విశాలాంధ్ర- సుండుపల్లె: గురువారం రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలం రాయవరంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి సీయర్ మైనారిటీ నాయకుడు షేక్ కరీం బాషా, వారి కుమారుడు ఫరూక్ అబ్దుల్లా , అతని అనుచరులు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి ప్రసాద్ బాబు సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు.

బ్యాలెట్ నమూనాతో అవగాహన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని 50, 51, 52,63, 64 బూత్‌నెంబర్లలో ఉమ్మడి అభ్యర్థులు అయిన తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ సుబ్బరామిరెడ్డి సైకిల్ గుర్తు, బీజేపీ అభ్యర్థి అయిన బొజ్జ రోశన్న కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బ్యాలెట్ నమూనా తీసుకుని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో క్లస్టర్ ఇంచార్జ్ సీతా వెంకటసుబ్బయ్య, యూనిట్ ఇంచార్జ మొగల్ రహంతుల్లా, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, లేత్ మిషన్ షరీఫ్, ఓరుగంటి నాగరాజు, దుద్యాల మౌలాలి, మొగల్ జిలాని, హోండా షోరూం రవీంద్రా రెడ్డి, పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-అట్లూరు : ఉమ్మడి పార్టీ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని బద్వేల్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. గురువారం అట్లూరు మండలంలో ముందుగా తంబల గొంది గ్రామ పంచాయతీలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, పంచాయతీ సర్పంచ్ లోకేశ్వరి ఆధ్వర్యంలో సోమేశ్వపురం లింగాల కుంట, దేవనగర్, బిబి సాహెబ్ పేట, తదితర గ్రామాల్లో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి నాయ కులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఆయనకు మహిళ లు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అలా గే అట్లూరు గ్రామ పంచాయతీలోని ఆకుతోట పల్లె, చింతువాళ్ళ పల్లె, మండలం ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, తెలుగుయువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో కుంభగిరి గ్రామంలో కువైట్ ఎన్నారై పాలకొండు రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఒక్కసారి ఆలోచించండి ఒక్క అవకాశం ఇవ్వండి బొజ్జ రోశన్నగారిని గెలి పిం చుకుందాం కమలం గుర్తు కు ఓటు వేస్తే బద్వేల్ నియోజ కవర్గం అభివృద్ధి వైపు మల్చుకుందామని ఓట ర్ల ను కోరుతూ ముమ్మ రంగా ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు కురవృద్ధుడు మునిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిబుషి కేశవ, దుంపల బ్రహ్మానంద రెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, లక్కిరెడ్డి నారాయ ణరెడ్డి, కోడూరు వెంకట సుబ్బారెడ్డి, పొత్త పి.నరసింహ, పి రాధాకృష్ణారెడ్డి, రామ సుబ్బా రెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి, నర్సారెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, అబ్బిరెడ్డిగారి నరసింహారెడ్డి, గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి, సంజీవ్, మస్తానయ్య, కోనయ్య, టైలర్ ఐవారయ్య, దేవర వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, అట్లూరు మండలం పార్టీ అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు వేణు, బిజెపి నాయకులు తిరుపాల్, జనసేన నాయకులు గంగిరెడ్డి, చండువాయి పరుశురాం, కోడికుతల శివ, రెండరఘురాం రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రచారంలో భాగంగా బొప్పాపురం చెన్నారెడ్డిపేట రామయ్య పల్లె ఇటుకులపాడు ఎస్ వెంకటాపురం గ్రామాలలో పర్యటించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఎంపీకి వైఎస్ షర్మిల రెడ్డికి ఎమ్మెల్యేకు విజయ జ్యోతి అనే నాకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే అన్ని పథకాలు అందుబాటులోకి తెచ్చే బాధ్యత నాది అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మహిళలకు 8333 రూపాయలు ప్రతినెల మహిళలకు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి మస్తాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీలేరు ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రాయలసీమ డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కు రాయలసీమ జోన్ డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టి విజయ శేఖర్. బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి, పాటించాల్సిన నియమ నిబంధనల గురించి, మరియు అక్రమ మద్యం నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి, సూచనలు ఇవ్వడం అయినది, తదుపరి పీలేరు నుండి చిత్తూరు రోడ్డులో పీలేరు మండలం శివారులో ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించడం అయినది, ఇందులో భాగంగాఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, బి. శ్యాం ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నరసయ్య, మరియు సిబ్బంది యోగానంద గిరిబాబు, సుధాకర, సురేష్, రమేష్ జయ భాను, గంగా మహేశ్వరి పాల్గొన్నారు పాల్గొన్నారు.

వైసిపి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో వైసిపి నాయకులు టీడీపీ పై చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మరని తిరిగి టిడిపికి పట్టం కట్టనున్నారని తెలుగుదేశం పార్టీ కడప నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ అన్నారు. గురువారం నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమిలో పనిచేసినప్పుడు ముస్లింలకు అనేక మేలు చేసే పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీలకు అనేక స్కీములు తీసుకొచ్చిన ముస్లింల ముఖంలో వెలుగు చూసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. అలాంటి చంద్రబాబుపై బిజెపితో కలిస్తే ముస్లింలకు అన్యాయం జరుగుతుందని ముస్లింలకు ద్రోహం చేసినవాడని ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి ప్రభుత్వం లోనే ముస్లింలపై అనేక చోట్ల దాడులు జరిగాయని అన్నారు. ముస్లింల మజీద్ ఆక్రమించిన వారిపై కేసులు పెట్టిన ఘనత వైసిపి మైనార్టీ నాయకుడు అంజద్ భాషా అన్నారు. కడప నగరంలో ఒక మైనార్టీ నాయకుడు ఎమ్మెల్యేగా ఉంటూ మంత్రిగా ఉంటూ ఒక మైనార్టీ పైనే కేసులు పెట్టించడం దుర్మార్గపు చర్య అన్నారు. కడపలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడున్నదని తెలిపారు. మాధవి రెడ్డి విజయం ఖాయమని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమాలతో కడప మైనార్టీల కల నెరవేరున్నదని తెలిపారు. కడప లో రౌడీ రాజ్యం వెళుతుందని రౌడీ రాజ్యాన్ని కట్టడి చేసేది మాధవి రెడ్డి మాత్రమే అన్నారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ ఓటు ఎలా వేయాలో ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి అన్నారు గురువారం కడప నగరంలోని యర్రముక్కపల్లె 21 వ డివిజన్ లో ఈవీఎం లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి ఆర్ మాధవి రెడ్డి ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి ల సైకిల్ గుర్తుకు ఓట్లు వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని విసృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు పీరయ్య, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఫకృద్దీన్, టిడిపి నేత బాలకృష్ణ, మంచాల సుబ్బారాయుడు, బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నేరం కావాలా.. న్యాయం కావాలా..!

(మొదటి పేజీ తరువాయి) జగన్‌లు కలిసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. చంద్రబాబు అమరావతిని రాజధానిగా చేసి అది నిర్మించకుండా భ్రమరావతిని చేశారన్నారు. జగన్ మూడు రాజధానులంటూ చివరకు రాజధాని లేకుండా చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తీసుకువస్తానని హామీనిచ్చిన జగన్ చివరికి బిజెపికి తొత్తుగా పనిచేస్తూ హోదాను విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో తీసుకెళ్తామని, రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేకహోదా కల్పిస్తామని ఆ మేరకు తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని గుర్తుచేశారు. ఇక 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్షనేతగా జగన్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. దీంతో జగన్‌కు ఓటు అడిగే హక్కులేదన్నారు. ఈ నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, నర్రెడ్డి శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5వ పేజీ తరువాయి

13.	Chief Metropolitan magistrate court	C.C.No.2721 /2023	For summons or Appearance	U/s 420, 379 IPC Allegations that the accused with a dishonest intention, cheated the complainant on thereby committed theft

(B)Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:-

1.The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.

2.The matter in newspapers shall be published in font size of at least 12.

3.Details should be given separately for each case in separate rows.

4.If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

5.The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

Sd/- RAVINDRANATH REDDY MAREDDY,
129 - PULIVENDULA ASSEMBLY CONSTITUENCY

హజ్ యాత్రకు వెళ్లే వారికి ఉచిత వ్యాక్సినేషన్

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్లే 234 మంది యాత్రికుల కోసం కడప నగరంలోని పాత రిమ్స్ లో ఉన్న యుపిహెచ్ సి రాధాకృష్ణ నందు ప్రత్యేక వైద్య పరీక్షలు, వాక్సినేషన్ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ప్రారంభించారు. ఇంతవరకు హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు 200 మందికి వ్యాక్సిన్ వేయడం జరిగినది. మిగిలిన వారు కూడా ఖచ్చితంగా వ్యాక్సిన్ వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, అర్బన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉబేదుల్లా, యూపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమధుర, కాజా, కుమారి, మరియు ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం జాండ్లవారం వీఆర్వో కాలనీ కి చెందిన సంబటూరు రాజా, చెప్పలి ప్రకాశం, సంబటూరు సన్న, రామిరెడ్డి పల్లె భాస్కర్, నన్నూరు బాలరాజు తదితరులు సుమారు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశంపార్టీ లో చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య, రామచంద్ర నాయుడు, నేట్లపల్లి మల్లిఖార్జున యాదవ్,బిజెపి సుబ్బారాయుడు,సలీంభాష,మల్లయ్య నాయుడు,రమేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

రవిచంద్ర పాఠశాలకు సీబీఎస్ఈ అనుమతులు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం

విశాలాంధ్ర–గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక రవిచంద్ర పాఠశాలకు సీబీఎస్ఈ తరగతుల నిర్వహణ కోసం 2024-25 సంవత్సరానికి సెంట్రల్ బోర్డ్ అనుమతులు మంజూరు చెయ్యడం హర్షదాయకమని పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మానుయల్,సైజు థామస్ పేర్కొన్నారు.ఈవిద్యాసంవత్సరంలో 1 నుండి 12 వ తరగతి వరకు సీబీఎస్ఈలో ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు స్పష్టం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బోధనలో పాఠశాల జ్ఞానం,నైపుణ్యాలు, విలువలు మరియు వైఖరులపై దృష్టి పెట్టడం జరుగుతోందన్నారు.అంతేగాక విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా మౌళిక మరియు అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు.పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధిని సులభతరం చేయడానికి అర్హత, శిక్షణ పొందిన ఫ్యాకల్టీ ఏర్పాటు చెయ్యడంతో పాటు పాఠ్యాంశాలలో ఉన్నవాటిని నిజ జీవితానికి అనుసంధానించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

ఎన్నికల హడావిడిలో అధికారులు -రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

విశాలాంధ్ర – బద్వేలు : ప్రభుత్వ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండడాన్ని గమనించిన భూకబ్జాదారులు బద్వేల్ మండలం సి కొత్త పల్లె పొలంలో వందల ఎకరాల భూములను యదేచ్ఛగా ఆక్రమించి కంచవేసి చెట్లు నాటి పరిమిషన్ లేకుండా మట్టితోలుతూ రెవెన్యూ అధికారులను కొనేస్తామనే అహంభావంతో కబ్జా చేస్తున్న పట్టి పట్టినట్టు రెవెన్యూ అధికారులు వ్యవహరించడం సరైనది కాదని ఆక్రమించిన భూములకు ప్రభుత్వ భూములని బోర్డులు ఏర్పాటుచేసిన ఆ బోర్డులను సైతం పీకి పడేసి ఏదేచ్ఛగా కంచవేసినా అధికారులు పట్టి పట్టినట్టు మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ బందు ప్రీతి కుల ప్రీతితో వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి వందల ఎకరాల భూములను తన చేతివాటం ప్రదర్శించి కబ్జాదారులకు కట్టబెట్టడం సరైనది కాదని తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు డిమాండ్ చేశారు. సి.కొత్తపల్లి పొలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండడాన్ని గమనించిన వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి తన బంధువులకు తన కులం వారికి అనేకమందికి మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలకు తప్ప ప్రభుత్వం భూములు ఇవ్వడానికి వీలు కానప్పటికీ ఎకరాలు ఎకరాలు నేనున్నానంటూ కట్టబెడుతున్నాడని ఇదేమని అడిగినప్పుడు ప్రభుత్వ బోర్డులు పెట్టాం అని చెప్పుకుంటూ కబ్జాదారులకు సహరిస్తున్నాడని అతనీ మాయలో బద్వేల్ ఎమ్మార్వో పట్టి పట్టనట్టు వ్యవహరించడం. వెనక ఆంతర్యం ఏమిటో అందరూ గమనిస్తున్నారని తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి ప్రభుత్వ బోర్డులు పీకి వేసి భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని. 57–2 సర్వే నెంబరులో ఒక్క ఎకరా 80 సెంట్లు పెండింగ్ లో ఉంది ఇటీవల దానిని ఆన్లైన్ చేశారో ఏ విధంగా చేశారో అధికారులకే తెలియాలిలేనిపక్షంలో ఎన్నికల అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సి కొత్తపల్లె పొలంలో జరిగిన కబ్జాలపై ప్రత్యేక ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులుబండి అనిల్ మునిరత్నం నాగ సుబ్బయ్య డి హెచ్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను దగా చేసిన సీఎం

టీడీపీ నేత మల్లెల రవీంద్ర రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలోని నిరుద్యోగ యువతనుజాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం జగన్ మోసం చేశారని టీడీపీ నేత మల్లెల రవీంద్ర రెడ్డి ఆరోపించారు. గురువారం సాయంత్రం మండలంలోని దొడియం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యపడుతుందని తెలిపారు. టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో అనూహ్య స్పందన వస్తోందని చంద్రబాబు ను సీఎం చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు.డియస్సి కూడా ఎన్నికల ముందు తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తుకు,జమ్మలమడుగు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు భాస్కర్ రెడ్డి, సుధాకర్, విజయ భాస్కర్ రెడ్డి, నీలి సుబ్బారాయుడు, గురు భాస్కర్, రామాంజి, గురుబాబు పాల్గొన్నారు.

ట్యాంకర్ ఢీకొని ఇద్దరు మృతి

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లెలో నీళ్ల ట్యాంకర్ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. స్థానిక నీరుగట్టి వారి పల్లెలో గురువారం సాయంత్రం జరిగిన ఈ విషాదకర ఘటనకు సంబంధించి పట్టణంలోని శ్రీవారి నగర్ లోకాపురం ఉంటున్న తంబళ్లపల్లి మండలం, బాలిరెడ్డి గారి పల్లి పంచాయతీ, దొడ్డికాడ పల్లెకు చెందిన రామచంద్రారెడ్డి కుమారుడు గణపతి రెడ్డి(40), అతని వద్ద మదనపల్లి అమ్మ చెరువు మిట్టలోని టైల్స్ షాపులో పనిచేసే స్థానిక చంద్ర కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మంజునాథ్ (30) లు బైకులో బెంగళూరు బస్టాండ్ కు సొంతపనిపై బైకులో బయలుదేరారు. స్కూటర్ మార్గమధ్యంలోని నీరు గట్టు వారి పల్లె టమేటా మార్కెట్ యార్డు గేటు వద్ద రాగానే నీళ్ల ట్యాంకర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించే లోపే ఇద్దరు మృతి చెందారు. ఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిస్సార్ అహ్మద్‌ను గెలిపించండి

విశాలాంధ్ర–మదనపల్లి : మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, రాజంపేట పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నిస్సార్ అహ్మద్ సతీమణి తస్మీన్, కుమారుడు మహమ్మద్ అబీద్‌లు కోరారు. గురువారం ముష్టూరు పంచాయతీలోని ఎర్రప్పగారి పల్లె, వలస పల్లె ముష్టూరు లలో సర్పంచ్ చంద్రాయుడు, స్థానిక నాయకులు ఖాదర్ భాషా, రాజగోపాల్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో లబ్ధి చేకూరి ఇచ్చిందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నిస్సా అహ్మద్, రాజంపేట ఎంపీ అభ్యర్థి అయిన పీవీ మిథున్ రెడ్డిలను గెలిపించుకోవాలన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, మరింత అభివృద్ధిని సాధించవచ్చని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ప్రజలకి ఎంతో మేలు జరిగిందని, ఓటుతో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నూర్ మొహిద్దీన్ ఖాన్, ఖాదర్ బాషా, మహమ్మద్ రఫీ, కొండెగాళ్ల రమణ, ముబారక్, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : బి.కోడూరు మండలంలోని పాయలకుంట్ల పంచాయతిలోని రామచంద్రాపురం, పాయలకుంట్ల, మాధవరాయలపల్లి గ్రామాలలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి గడప గడప ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కడప జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని, బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుధల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు పాల ఏకరిల మద్దతు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్రవ్యాప్తంగా పాల ఏకరిల మద్దతు కూటమి అభ్యర్థుల కేనని ఆంధ్రప్రదేశ్ పాల ఏకరిల సంఘం నిర్మాత మద్దె వెంకటరమణ తెలిపారు. గురువారం సంబేపల్లి నుండి తమ కులస్తులతో రాయచోటి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి శాలువతో సన్మానించారు. పాల ఏకరిలు కులస్తులందరూ కూటమి అభ్యర్థులైన రాయచోటి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ఆవిర్భావం నుండి పాలయకరులు టిడిపికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు.పాలయేకరుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాల ఏకరిల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మీ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సందేపల్లి మండల పాల ఏకరిలఅధ్యక్షులు కొండమర్ల రామచంద్ర నాయుడు,వెంకటాద్రి నాయుడు, రామాంజులు నాయుడు, బ్రహ్మయ్య నాయుడు ,ఎర్రయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, చంద్రబాబు నాయుడు ,నరేష్ నాయుడు పలువురు పాల ఏకరిల దారులుపాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆరోపణలపై జిల్లా అధికారులు విచారణ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న సోమిరెడ్డిపల్లె మండల పరిషత్ పాఠశాల నందు మనబడి నాడు నేడులో ప్రభుత్వం చేపట్టిన నాడునేడులో ప్రభుత్వం చేపట్టిన జరిగిన పనులపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మెన్ మధ్య విబేధాలు, ఆరోపణలపై జిల్లా విద్యాశాఖ అధికారులు విశ్వనాధ్ రెడ్డి, కేశవరెడ్డి కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తి విద్యా కమిటి చైర్మెన్ పోచంరెడ్డి సుబ్బారెడ్డి గ్రామ పెద్దలతో విచారణ చేపట్టారు. గతంలో జరిగిన పనుల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఆరోపణ రావడంతో జరిగిన పనులు మెటీరియల్‌లో ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరించారని చైర్మెన్ ఆరోపణలు చేయడం మొత్తం మనబడి నాడునేడు ద్వారా 15లక్షల 95వేల రూపాయలు ప్రారంభం అయ్యాయని అందులో భాగంగానే మూడు లక్షల 75వేల రూపాయలు ఖర్చుతో జరిగాయన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధించిన రికార్డులను చూపించకపోవడంతో గ్రామస్థులు విద్యాకమిటి చైర్మెన్‌ను ఆరోపణలతో పత్రికలో వచ్చిన కధనాలు మేరకు జిల్లా అధికారులు స్పందించి విచారణ చేపట్టారు. జరిగిన పనులు జరగబోయే పనులపై గ్రామస్థులతో విద్యాకమిటి చైర్మెన్‌తో చర్చించి త్వరంలో పనులు వేగవంతంగా జరిగేవిధంగా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వశిక్ష అభయాన్ అధికారి దశరథ రామిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, గ్రామస్థులు విద్యాకమిటి చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైకాపాలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో తెలుగు దేశం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మన్యం సిధారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కులమతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలుచేసే విశయంలో వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పంపిం చారని అన్నారు. కూటమి అభ్యర్థుల మాటలను నమ్మవద్దని జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. సంక్షేమ పథకాలే వైకాపాను గెలిపిస్తాయని అందులో భాగంగానే పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. ఈ పంచాయతీ నుండి 30కుటుంబాలు వైకాపాలో చేరాయని అన్నారు. కిరణ్‌కళ్యాన్, ఏసురత్నం, విజయ్, పుల్లయ్య, రమేష్‌తో పాటు మరి కొంతమంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, సహకార బ్యాంక్ చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, మన్యం శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండా వెంకట్రామిరెడ్డి, వివేకానంద రెడ్డి, సర్పంచులు పెద్దిరెడ్డి చిన్నఓబుల్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, వైకాపా నాయకులు ముత్యాల శ్రీనివాసుల రెడ్డి, సిద్ధారెడ్డి, జోగయ్య, సుదర్శన్, భోగిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చూసే వైసిపిలో చేరికలు

- పలువురు మైనారిటీ నాయకులు వైసిపిలో చేరిక...

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణానికి చెందిన అహమ్మద్,షేక్ మహమ్మద్,ఇబ్రహీం,జావీద్, ఆరీఫ్, ఆసీఫ్ తదితరులు వారి అనుచర వర్గం కాంగ్రెస్ పార్టీని వీడి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన విలువ గుర్తింపు ఇస్తామన్నారు. జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి చూసి వైఎస్ఆర్ సిపిలో చేరామని నూతనంగా పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.వైఎస్ఆర్ సిపి ఎంఎల్ఏ అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి పివి మిథున్ రెడ్డి ల గెలుపునకు సమిష్టి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొలిమి హారూన్ బాష,కౌన్సిలర్లు అల్తాఫ్ , గౌస్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందాదుల్లా, జిఎండి ఇర్షాద్, జిఎండి ఇర్ఫాన్, ఇర్ఫాన్,జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల ముస్లిం సంక్షేమ ఆత్మీయ సమావేశంలో మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి మాసాపేటలో ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా/దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మైనారిటీ సోదరులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వారి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలలో దూదేకుల కులస్తులు వెనుకబడి ఉన్నారని వారి సంక్షేమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మే 13వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి అయిన తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కమలం గుర్తుపై ఓటు వేసి ఎన్డీఏ కూటమి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించాలని కోరారు.

వైసీపీకి మద్దతు తెలిపిన వెల్డింగ్ షాప్ అసోసియేషన్

విశాలాంధ్ర-రాయచోటి:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాయచోటి పట్టణంలోని వెల్డింగ్ షాప్ అసోసియేషన్ మద్దతు తెలిపింది.బుధవారం రాత్రి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని వెల్డింగ్ షాపుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు కలిసి సంఘీభావం ప్రకటించారు.సీఎం జగన్ హయాంలో పేదలు, కార్మికులు అన్ని వర్గాల సంక్షేమానికి న్యాయం జరిగిందని,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రాయచోటి పట్టణంతో పాటు నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని వెల్డింగ్ షాపుల కార్మికులు తెలిపారు. జగన్‌ను మరోసారి సీఎం ను చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు శ్రీకాంత్ రెడ్డి కి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్, వెల్డింగ్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రియాజ్, ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, షేక్ జమాల్, తేజ స్కూల్ కరెస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు సయ్యద్ సహజాద్,సయ్యద్ బాష, నాగార్జున, అక్రం బాష,రహంతుల్లా,నయామత్,పఠాన్ ఖాదర్, అక్రం సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లమా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి:ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, (వెంకటగిరి తిరుపతి జిల్లా) లో డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి తిరుపతి జిల్లా నందు 53 సీట్లకు, తమిళ నాడు లోని సేలం నందు 12 సీట్లకు కర్ణాటకలోని గడగ్ నందు 3 సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్ టెక్నాలజీలో డిప్లమా కోర్సుకు ప్రవేశం కొరకు ఈనెల 1వ తారీకు నుంచి జూన్ 1వ తారీకు వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు: జూలై 1 నాటికి బీసీ లేదా జనరల్ కేటగిరి వారికి 15 నుండి 23 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 25 సంవత్సరాలు మించరాదు. లాటరల్ ఎంట్రీ: ఇంటర్మీడియట్ ఎంపీసీ ఇంటర్మీడియట్ టెక్స్టైల్స్ ఐటిఐ కోర్సుల నందు ఏదైనా ఒక దానిలో ఉత్తీర్ణులైన వారికి నేరుగా డి హెచ్ టి టి కోర్సులో రెండవ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నట్లు తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలించిన రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:శిబ్యాల గ్రామంలో పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి మరియు సిబ్బంది పోలింగ్ బూత్ లను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న కారణంగా పోలింగ్ బూత్ ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు పోలీస్ శాఖ అన్ని వేళల తోడుగా ఉంటుందని,ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జగనన్నను గెలిపిద్దాం..సంక్షేమాన్ని సాధించుకుందాం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: జగనన్నను గెలిపిద్దాం.... సంక్షేమాభివృద్ధినీ సాధించుకుందాం... అని అన్నమయ్య జిల్లా వైసిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మైనార్టీ నాయకులకు,యువతకు దిశా రాయచోటి పట్టణం లక్ష్మి హాల్ సమీపంలో మైనార్టీ నాయకులకు,యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన జరిగే ఎన్నికల్లో జగనన్నకు కోసం సైనికుల్లా కష్టపడదాం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డికి,ఎంపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు మీ అమూల్యమైన రెండు ఓట్లను లిఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మైన మెజార్టితో గెలిపించుకోందామన్నారు.